


# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఏప్రిల్ 06 2025 సంపుటి :0 సంచిక :174 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..

# సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్: వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల్లో 25ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని, ఎన్నడూ వన్యప్రాణులు, పర్యావరణానికి సంబంధించిన వివాదాలు రాలేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఏఐ ఫేక్ వీడియోలతో గందరగోళం సృష్టించారని వివరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, టీజీఐఐసీ ఎండీ, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## యువతులతో డ్రగ్స్ డెలివరీ.. ముఠా వివరాలు వెల్లడించిన సందీప్ శాండిల్య

విదేశాలకు అక్రమంగా డబ్బును బదిలీ చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ విక్రయం ద్వారా వచ్చిన డబ్బును ఈ ముఠా విదేశాలకు తరలిస్తోంది.



2లో

హైదరాబాద్: విదేశాలకు అక్రమంగా డబ్బును బదిలీ చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ విక్రయం ద్వారా వచ్చిన డబ్బును ఈ ముఠా విదేశాలకు తరలిస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు నైజీరియన్లను తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చెప్పినా.. అవి మోదీ బియ్యమే: బండి సంజయ్

రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

- కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చే బియ్యానికి ప్రధాని మోదీ ఫొటో ఉన్న ఫ్లెక్సీలను చింపడం తగదని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం.
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేటలో మోదీ ఫొటోతో ఉన్న ఫ్లెక్సీని చింపేశారని ఆరోపణ.
- సీఎం రేవంత్ ఫొటో పెట్టడంలో అభ్యంతరం లేదని, కానీ బియ్యం కేంద్రం ఇస్తున్నందున ప్రధాని ఫొటో పెట్టడం అవసరం అన్నారు.
- బియ్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఏదైనా ఉంటే వెల్లడించాలన్నారు.
- భారతీయ జనతా పార్టీ గతంలో నుంచి సన్నబియ్యం ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తూనే ఉందని, ఇప్పుడే అందించడాన్ని విమర్శించారు.



2లో

## మంత్రి శ్రీధర్‌బాబుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ

- మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమస్యలపై ఈటల రాజేందర్, మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు.
- తాగునీటి సరఫరా లోపాలు, రోడ్ల అభావం, చెరువుల దుర్వస్థితిని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
- హైడ్రా పేరిట బ్లాక్‌మెయిల్ చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.
- చిన్న దేవాలయాలను దేవదాయశాఖ పరిధిలోకి తీసుకురావడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు వివరించారు.
- బాలాజీనగర్‌కు చెత్త తరలించడం వల్ల ఆరోగ్యపరమైన ప్రమాదాలు ఉన్నాయని సూచించారు.
- నగరానికి నాలుగు వైపులా డంప్ యార్డులు ఏర్పాటు చేయాలని కోరారు.



హైదరాబాద్: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్‌బాబును.. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును ఈటల రాజేందర్ కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, రోడ్లు సరిగా లేవని, చెరువులు మురికి కూపాలుగా మారాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్‌మెయిలర్లపై దృష్టి సారించాలని కోరారు.

చిన్న దేవాలయాలను కూడా దేవదాయశాఖ పరిధిలోకి తీసుకురావడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరానికి నాలుగు వైపులా డంప్ యార్డులు ఉండాలని.. చెత్తంతా బాలాజీనగర్‌కు పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందన్నారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని శ్రీధర్‌బాబును కోరారు. సమస్యల పరిష్కారంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఈటల రాజేందర్ తెలిపారు.

## ఆదాయపు పన్నుశాఖ ఇన్‌స్పెక్టర్ జయలక్ష్మి ఆత్మహత్య

హైదరాబాద్: ఆదాయపుపన్ను శాఖ ఇన్‌స్పెక్టర్ జయలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సికింద్రాబాద్‌లోని సీజీవో టవర్స్ 8వ అంతస్తు నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. వెంటనే అక్కడి సెక్యూరిటీ సిబ్బంది గాంధీనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు క్లూస్‌టీమ్ ద్వారా వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అనారోగ్య కారణాలతోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.



## తమిళ జాలర్లు, బోట్లను విడిచిపెట్టండి: శ్రీలంకను కోరిన ప్రధాని మోదీ

శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే, ప్రధాని మోదీ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి.

ఈ సందర్భంగా తమిళ జాలర్ల అంశం ప్రస్తావనకొచ్చింది.



2లో

## రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం: శ్రీధర్ బాబు



2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఏప్రిల్ 06 2025

## డాలరుకు 10 లక్షల రియాల్స్.. ఇరాన్ కరెన్సీ కుదేలు!



ఇరాన్ కరెన్సీ మళ్లీ పతనమైంది. చరిత్రలో అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఒక అమెరికన్ డాలరుతో పోలిస్తే 10 లక్షల ఇరానియన్ రియాల్స్‌కు పతనమైంది. రానున్న రోజుల్లో ఇది ఏ మేరకు తగ్గుతుందనే విషయంపై అనిశ్చితి నెలకొంది. దీంతో దేశంలో కరెన్సీ మారకానికి కేంద్రంగా ఉండే టెహ్రాన్‌లోని ఫెర్దౌసీ వీధిలో అనేక మంది వ్యాపారులు తమ నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు.

పర్షియన్ కొత్త సంవత్సరం నౌరూజ్ ఇటీవలే మొదలు కాగా.. సెలవుల నేపథ్యంలో అక్కడి కరెన్సీ మార్కెట్లు మూతపడ్డాయి. కేవలం వీధుల్లో మాత్రమే అనధికారిక ట్రేడింగ్ కొనసాగింది. దాంతో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. సెలవుల అనంతరం శనివారం పని రోజులు ప్రారంభం కాగా.. రియాల్ విలువ ఒక్కసారిగా డాలరుకు 10,43,000 పడిపోయింది.

ట్రంప్ టారిఫ్‌లతో అమెరికాకు మేలు జరగదు - ఒబామా

అణ్వస్త్ర కార్యక్రమాల కారణంగా అంతర్జాతీయ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా పతనావస్థలో ఉంది. 2015లో అగ్రరాజ్యంతో ఇరాన్ అణు ఒప్పందం చేసుకునే నాటికి ఒక డాలర్‌కు 32వేల రియాల్స్ ఉండేవి. కొంతకాలంగా భారీగా పతనమవుతూ వస్తోన్న దీని విలువ.. ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మరింత పతనం దిశగా కొనసాగుతోంది. తాజాగా 10.43లక్షల రియాల్స్‌కు పడిపోయి చరిత్రలో అత్యంత కనిష్ఠం వద్ద ట్రేడ్ అవుతోంది.

## యూఎస్ విద్యార్థి వీసా తిరస్కరణలు.. సగానికి పైగా తెలుగు రాష్ట్రాల నుంచే!




అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనేది చాలా మంది కల. భారత్ నుంచి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి అగ్రరాజ్యానికి వెళ్లే వారి సంఖ్య చాలా ఎక్కువ. అయితే, గత కొంతకాలంగా విద్యార్థి వీసాల సంఖ్యకు అమెరికా సర్కారు భారీగా కత్తెర వేస్తోంది. కొత్తగా వచ్చే దరఖాస్తులను భారీగా తిరస్కరిస్తోంది. ఇందులో ఏపీ, తెలంగాణకు చెందిన దరఖాస్తులే దాదాపు సగానికి పైగా ఉంటాయని హైదరాబాద్‌కు చెందిన ఓ కన్సల్టెన్సీ సంస్థ పేర్కొంది. గడిచిన రెండు దశాబ్దాల్లో ఈ స్థాయిలో వీసాల తిరస్కరణ ఎన్నడూ చూడలేదని పేర్కొంది. అక్కడి వర్సిటీల్లో అడ్మిషన్లు లభించినా.. వీసాలు తిరస్కరిస్తుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో పూర్తి స్థాయిలో విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది. సాధారణంగా అగ్రరాజ్యంలోని విద్యా సంస్థలు ఏటా రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు- డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా వెళ్తుంటారు. అయితే, గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41 శాతం వీసా దరఖాస్తులను అమెరికా తిరస్కరించింది. తిరస్కరణకు గల కారణాలను మాత్రం వెల్లడించడం లేదని కన్సల్టెన్సీ సంస్థలు పేర్కొంటున్నాయి. వ్యక్తిగత వివరాలు, చదువు, అవసరమైన డాక్యుమెంట్లలో ఏ చిన్న పొరపాటు ఉన్నా వదలడం లేదని చెబుతున్నారు. గతంలో ముఖ్యమైన డాక్యుమెంట్లు సరిగా ఉంటే చిన్న చిన్న పొరపాట్లను చూసీ చూడనట్లు వదిలేసేవారని పేర్కొంటున్నారు.

అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా.. ఇందులో 2.79 లక్షల (దాదాపు 41శాతం) దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36 శాతం) అప్లికేషన్లను నిరాకరించారు. అయితే, వీసా గడువు ముగిసినా చాలామంది విద్యార్థులు అమెరికాలోనే ఉండిపోవడం వంటి కారణాల రీత్యా భారత్ నుంచి వచ్చే కొత్త దరఖాస్తులను ఆమోదించడం లేదని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వీసాలు తిరస్కరణకు గురవ్వడంతో విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులు యూకే, జర్మనీ వంటి ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారని కన్సల్టెన్సీ సంస్థల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

## సుంకాల అమలు వేళ.. ట్రంప్‌ను కలవనున్న నెతన్యాహు

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం అమెరికా వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన పన్నులు నేటి నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సోమవారం ట్రంప్‌తో భేటీలో భాగంగా నెతన్యాహు తమ దేశంపై విధించిన 17శాతం టారిఫ్‌లపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఇరుదేశాల దౌత్యసంబంధాలు, ఇరాన్ అణుసంక్షోభం, హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం వంటి విషయాలపైనా చర్చించుకోనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే సుంకాల విషయంలో ట్రంప్‌తో నేరుగా చర్చించనున్న మొదటి నేతగా నెతన్యాహు నిలవనున్నారు. కాగా నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనపై అక్కడి అధికారిక కార్యాలయం ఎటువంటి ప్రకటన చేయలేదు.

## స్టార్టప్‌లపై వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది: పీయూష్ గోయల్



భారత స్టార్టప్ లను ఉద్దేశిస్తూ కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. మన స్టార్టప్‌లు ఐస్‌క్రీమ్‌లు, చిప్స్ తయారీ వద్దే ఆగిపోకుండా చైనా తరహాలో ఏఐ వంటి అంశాలపై దృష్టిసారించాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను పలువురు తప్పుబట్టారు. తాజాగా ఈ విమర్శలపై ఆయన స్పందించారు. కాంగ్రెస్ పార్టీ నేతలే తన వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

గోయల్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. 'స్టార్టప్‌లపై నా సందేశం సానుకూలంగానే ఉంది. కాంగ్రెస్ పార్టీ నేతలే వాటిని తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఇది వారి ప్రతికూల విధానాన్ని ప్రతిబింబిస్తోంది. ఆ పార్టీకి చెందిన సామాజిక మాధ్యమాలు దీనిపై అనవసరంగా వివాదాలు రేకెత్తిస్తున్నాయి. యువ భారతీయులు ఈ స్టార్టప్‌లపై ప్రపంచంతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉన్నారు' అని గోయల్ పేర్కొన్నారు.

### భారత అంకుర వ్యవస్థ భేష్

గురువారం స్టార్టప్ మహాకుంభ్ కార్యక్రమంలో గోయల్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. మనం ఫుడ్ డెలివరీ యాప్స్‌పై దృష్టిసారించామని.. ఇలాంటి వాటివల్ల దిగువ శ్రేణి కార్మికులు తయారై సంపన్నులు కాలు బయటపెట్టకుండా ఆహారం పొందగలుతున్నారన్నారు. అదే సమయంలో చైనా సంస్థలు ఏఐ, ఈవీలు, సెమీ కండక్టర్ల రంగాలను ఎంచుకుంటున్నాయని తెలిపారు. కొత్త అంకుర సంస్థలు భవిష్యత్‌తరాల కోసం దేశాన్ని సిద్ధం చేయాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. 'ఐస్‌క్రీమ్‌లు, కిరాణా సరకులు వేగంగా డెలివరీ చేయడం ఆవిష్కరణా?' అని గోయల్ ప్రశ్నించారు.

ఈ వ్యాఖ్యలను జెప్టో సీఈఓ అదిత్ పలిచా, జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ వంటి ప్రముఖులు తప్పుబట్టారు. ఉద్యోగాల సృష్టి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో జెప్టో విజయం సాధించిందని, భారత ఆవిష్కరణల్లో ఇది అద్భుతమని అదిత్ పలిచా పేర్కొన్నారు. ఇంజినీర్‌లు, టెక్నాలజిస్ట్‌లు సవాల్‌గా తీసుకోవాలని, విమర్శగా భావించకూడదని జోహో వెంబు అన్నారు. దేశీయ అంకురాలపై గోయల్ నమ్మకం ఉంచాలని, డీప్-టెక్ అంకురాలకు తోడ్పాటునివ్వాలని మోహన్‌దాస్ పాయ్ పేర్కొన్నారు. స్టార్టప్‌లలో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తే, తప్పకుండా విజయం సాధిస్తామని.. చైనాతో భారత అంకురాలను పోల్చకూడదని తెలిపారు.

## ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్.. స్టోర్లకు పరిగెడుతున్న అమెరికన్లు



వాషింగ్టన్: చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అగ్రరాజ్యంలో ఈ నిర్ణయంతో అనేక వస్తువుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. దీంతో అమెరికన్లు స్టోర్లకు క్యూ కడుతున్నారు. ధరలు పెరగముందే వస్తువుల కొనుగోళ్లు చేపడుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది.

తైవాన్‌పై ట్రంప్ 32శాతం సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతియ్యే ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. దీంతో ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. కార్లు, ఇతర గృహోపకరణాలకు కూడా పెద్దఎత్తున ఆర్డర్లు వస్తున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి. "ఏడాది కాలంగా కొత్త ల్యాప్‌టాప్ కొనాలని చూశా. తైవాన్ బ్రాండ్ కావాలని ఆశపడ్డా. ఇప్పుడు ధర పెరగనుండటంతో అధ్యక్షుడు సుంకాలు ప్రకటించిన రోజే ల్యాప్‌టాప్‌కు ఆర్డర్ పెట్టా" అని టెక్సాస్‌కు చెందిన యువకుడు జాన్ గుటిరెచ్ వెల్లడించారు.ఏం ఫర్వాలేదు.. సంపన్నులైపోతాం: మార్కెట్ పతనంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు ఈ సుంకాల కారణంగా అమెరికా లో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఇప్పటికే ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికే నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం వల్ల కుదేలవుతున్న అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత విఘాతం కలిగించనుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు మాంద్యానికి దారితీయొచ్చని అనుమానిస్తున్నారు.

### మొదలైన సుంకాల వసూలు..

ఇదిలాఉండగా.. ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే 12 గంటల నుంచి ఈ సుంకాల వసూలు ప్రారంభించారు. ప్రస్తుతం ఆయా దేశాలపై విధించిన టారిఫ్‌ల్లో బేస్‌లైన్ 10శాతాన్ని నేటినుంచి అమలుచేస్తున్నారు. మిగతా మొత్తాన్ని ఏప్రిల్ 10 నుంచి విధిస్తామని ఇప్పటికే అగ్రరాజ్య సర్కారు వెల్లడించింది. ఈక్రమంలోనే యూఎస్ సముద్ర పోర్టులు, ఎయిర్‌పోర్టులు, కస్టమ్స్ వేర్‌హౌస్‌ల వద్ద ఈ అర్ధరాత్రి నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) దిగుమతులపై సుంకాల వసూలు చేపట్టినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

అయితే, యూఎస్ కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ బులిటెన్ ప్రకారం.. కొన్ని దిగుమతులకు 51 గ్రేస్ పీరియడ్ వర్తించనుంది. టారిఫ్‌ల అమలు సమయానికి ముందే నౌకలు, విమానాల్లో లోడ్ అయి, రవాణా మధ్యలో ఉన్న కార్గోలకు ఈ మినహాయింపు కల్పించారు. అయితే ఈ కార్గోలన్నీ మే 27లోగా అమెరికాకు వస్తే 10శాతం సుంకం వర్తించదని అధికారులు వెల్లడించారు.

## రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం: శ్రీధర్ బాబు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం(జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన "ఇండియా - లాటిన్ అమెరికా, కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్" రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు.

వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చెప్పినా.. అవి మోదీ బియ్యమే: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రధాని మోదీ ఫొటో ఉన్న ఫ్లెక్సీలు పెడితే చింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చెప్పినా.. అవి మోదీ బియ్యమే అని అన్నారు.

"ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో భాజపా కార్యకర్తలు ప్రధాని మోదీ ఫొటోతో ఉన్న ఫ్లెక్సీ పెడితే.. పోలీసుల సాయంతో చింపేయిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకోండి.. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, ప్రధాని ఫొటో పెట్టండి. ఎందుకంటే బియ్యానికి డబ్బులిచ్చేది కేంద్రమే కాబట్టి. కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త విజ్ఞతతో వ్యవహరించాలి. బియ్యం విషయంలో రాష్ట్రం వాటా ఏమైనా ఉంటే చెప్పండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. భారాస అధికారంలో ఉన్నప్పటినుంచీ లబ్ధిదారులకు సన్నబియ్యం ఇవ్వాలని భాజపా డిమాండ్ చేస్తూనే ఉంది. ఇన్నేళ్లకు ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడం మొదలుపెట్టారు" అని బండి సంజయ్ అన్నారు.౦

## యువతులతో డ్రగ్స్ డెలివరీ.. ముఠా వివరాలు వెల్లడించిన సందీప్ శాండిల్య

మొదటి పేజీ తరువాయి

ఇందుకు సంబంధించిన వివరాలను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు. గత 3 నెలలకు పైగా ఈ ముఠాపై నిఘా పెట్టినట్లు చెప్పారు. డ్రగ్స్ తీసుకున్నాక నగదు చెల్లింపులు జరుపుతున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. వీటిని డెలివరీ చేసేందుకు అమ్మాయిలను ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందని పేర్కొన్నారు. టోలీచౌకి ప్రాంతంలో డ్రగ్స్ డెలివరీ చేసిన యువతిని అదుపులోకి తీసుకొని విచారణ చేసినట్లు వివరించారు. ముఠా సభ్యులు ఆ యువతికి రూ.50 వేలు ఇచ్చినట్లు చెప్పారు.

"గత 5 సంవత్సరాలుగా డ్రగ్స్ ద్వారా నైజీరియాకు వెళ్లిన డబ్బుల వివరాలు సేకరించాం. భారత్‌తో పాటు అమెరికాలో నైజీరియన్లు డ్రగ్స్ సప్లై చేస్తున్నారు. డ్రగ్స్ కావాలని కస్టమర్లు డబ్బులు చెల్లించే లావాదేవీల ద్వారా నిందితులను పట్టుకున్నాం. కస్టమర్లు డబ్బులు చెల్లించేందుకు 15 మంది యువతుల బ్యాంక్ ఖాతాలు ఇచ్చారు. 5 సంవత్సరాల్లో డ్రగ్స్ కోసం భారత్-అమెరికా-నైజీరియన్ల మధ్య కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు తేల్చాం. అమెరికా నుంచి డబ్బులు నేరుగా నైజీరియాకు వెళ్లకుండా.. మొదట భారత్‌కు పంపిస్తారు. ఇక్కడి నుంచి హవాలా మార్గంలో నైజీరియాకు తీసుకెళ్తారు. డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయి. మన దేశంలో చాలా తక్కువ తయారవుతున్నట్లు గుర్తించాం. ఫారెక్స్ ఏజెంట్ల సహకారంతో నైజీరియన్లు డబ్బులను విదేశాలకు తరలిస్తున్నారు." అని సందీప్ శాండిల్య చెప్పారు.

## తమిళ జాలర్లు, బోట్లను విడిచిపెట్టండి: శ్రీలంకను కోరిన ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళ జాలర్లను వెంటనే విడుదల చేయాలని, వారి పడవలను విడిచిపెట్టాలని కోరారు. రెండు దేశాల మధ్య ఏన్నో ఏళ్లుగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపే దిశగా తాజా పర్యటనలో చర్చలు జరిగాయి మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం పలుమార్లు వెల్లడించింది. మోదీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలు చేసిన సంగతి తెలిసిందే. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ తెలిపారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రం చూడాలన్నారు. కచ్చతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమన్నారు. 2010 తర్వాత శ్రీలంక- భారత్ మధ్య జాలర్ల అంశంపై చర్చలు జరపలేదన్నారు. ఈ క్రమంలోనే తాజాగా మోదీ దీనిపై అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## కొనసాగుతున్న అనంత్ పాదయాత్ర



ద్వారక: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ చిన్నకుమారుడైన అనంత్ అంబానీ (29) గుజరాత్‌లోని తమ పూర్వీకుల స్వస్థలం జామ్‌నగర్ నుంచి శ్రీకృష్ణుడు వెలసిన దివ్యక్షేత్రమైన ద్వారకకు చేపట్టిన పాదయాత్ర కొనసాగుతోంది. 170 కిలోమీటర్ల ఈ పాదయాత్రను మార్చి 29న ప్రారంభించిన అనంత్ రోజుకు 20 కి.మీ.ల చొప్పున నడుస్తున్నారు. నిత్యం రాత్రివేళ ఏడు గంటల చొప్పున నడుస్తూ మార్గమధ్యంలో ఎదురయ్యే ప్రజలతో మమేకం అవుతున్నారు. తన 30వ పుట్టినరోజుకు రెండు రోజులు ముందుగా ఏప్రిల్ 8న ఆయన ద్వారకకు చేరుకుంటారు. ఈ యాత్రలో కొందరు స్థానికులు సైతం అనంత్‌కు సంఘీభావంగా వెంట నడుస్తున్నారు. మరికొందరు ఆయనకు ఎదురుగా వచ్చి ఫొటోలు తీసుకొంటున్నారు. హనుమాన్ చాలీసా, సుందరకాండ, దేవీ స్తోత్రాలను వల్లె వేస్తూ ఈ ఆధ్యాత్మిక పాదయాత్రలో అనంత్ ముందుకు సాగుతున్నారు.

## ఓసి 5ని తనిఖీ చేసిన డైరెక్టర్ (పా)



**కరపత్రం గోదావరిఖని ఏప్రిల్ 05:**
సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) అండ్ (పా) శకె.వెంకటేశ్వర్లు ఓసి 5ని తనిఖీ చేశారు. వ్యూ పాయింట్ సందర్శించి ఓసీ 5 స్థితిగతులను ఇక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తి లక్ష్యం సాధించుకునే దిశగా భవిష్యత్తు ప్రణాళికలు తీర్చిదిద్దడానికి తగు సూచనలు చేశారు. జిఎం ఆర్జీ వన్ లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ మేనేజర్ డి.రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, అఫీషియటింగ్ మేనేజర్ పి.శ్రీనివాస్, సర్వేయర్ దీటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మిస్సింగ్ కేసు నమోదు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 5**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తేదీ 5 4 2025 రోజున ఫిర్యాది అయిన భూపతి హేమ భర్త సంపత్ కుమార్ వయసు 47 కులము వైశ్య గ్రామం పాత మార్కెట్ జమ్మికుంట అనునామే పిఎస్ కి వచ్చి తన భర్త అగు భూపతి సంపత్ కుమార్ తండ్రి శంకర్ లింగం వయసు 55 వృత్తి ఎల్ఐసి ఏజెంట్ గ్రామం పాత మార్కెట్ జమ్మికుంట అనునతను గత పది సంవత్సరాలుగా ఆర్థిక లావాదేవీలలో ఇబ్బందులకు గురి అవుతూ ఉన్నాడని కానీ గత సంవత్సరం నుండి ఆర్థిక ఇబ్బందులు బాగా అవడంతో ఇంట్లో చెప్పుకుంటూ బాధపడేవాడని అదే విషయం మనసులో పెట్టుకొని తేదీ 5 4 2025 రోజున ఉదయం 10:30 గంటలకు హుజురాబాద్ లో ఎవరినో కలిసేది ఉంది అని ఇంట్లో చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయినాడు అని ఎంతసేపు చూసినా ఇంటికి రాకపోవడంతో ఫిర్యాది ఫోన్ చేయగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్ అని రాగా పిఎస్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా మాన్ మిస్సింగ్ కేస్ చేయనైనది

## పన్నూరు గ్రామపంచాయతీలో ఉచిత సన్న బియ్యం పంపిణీ



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది**
రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు దారులకు పంపిణీ చేస్తున్న సన్నరకం బియ్యం పై హర్షం తెలియజేస్తూ పన్నూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు.పన్నూరు గ్రామ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెసు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల బాగోగులు చూస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పన్నూర్ తాజా మాజీ ఎంపిటిసి చిందం మహేష్, పన్నూర్ మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్, సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు కాటం సత్యం, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు మొతుకూరి నవీన్,పన్నూరు గ్రామ కాంగ్రెసు నాయకులు సిద్దంమురళి,తాటిసతీష్,ముమ్మడి రఘు,ఉడుత శంకర్,గాజుల భూమయ్య,పల్లె వెంకటేష్,గంధం రమేష్,పంజాల కనకయ్య,పంజాల రాకేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జాగిరి రజిత, పెరుమాండ్ల సమ్మయ్య పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించిన నాయకులు

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**





మేడ్చల్ మున్సిపల్ పరిధిలో అత్వెల్లి లో నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బాబూజగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ అని వారి సేవలను కొనియాడారు,ఈ కార్యక్రమంలో నవచైతన్య సంఘం అధ్యక్షుడు దర్శనాల సాయిలు, బీజేపీ నాయకులు జాకట ప్రేమ్ దాస్, జాకట బాబు రాజు (జేబీఆర్), టీచర్ జాకట ప్రేమ్ కుమార్ సంఘం నాయకులు దర్శనాల కృష్ణ, గడ్డం బాబు,గడ్డం నర్సింగ్ రావు,వెంకట్రావు,ఎర్రోళ్ల దయానంద్,అశోక్,ప్రవీణ్ కుమార్,దుందిగల్లా సురేష్,లింగం,ప్రసాద్,నాని , ఎర్రోళ్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 5**
తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ అధ్వర్యంలో స్థానిక జమ్మికుంట మండలంలోని కోరపల్లి రోడ్డులో గల మార్కెట్ కమాన్ దగ్గర ఏర్పాటు చేసిన భారత దేశ మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈ సందర్భంగా నాయకులు రాచపల్లి వంశీ పులాల నరేష్ రాచపల్లి సాగర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం భారతదేశంలోని ప్రజలకు కావాల్సిన సేవలను అందించారు అలాగే ప్రజలు ఆయన మార్గంలో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉండాలని కోరారు



అలాగే జమ్మికుంట లోని కోరపల్లి రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ గల కామాన్ వద్ద మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఈ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయిన వోడితెల ప్రణవ్ బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ జిల్లా ఉపాధ్యక్షులు పులాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు శనిగరపు తరుణ్ కుమార్ రాచపల్లి అశ్విన్ గరిగంటి శ్రీధర్ కుక్కల రమేష్ గరిగంటి లింగమూర్తి ముంజల రాజేష్ కొలిపాక శ్రీను గరిగంటి వాసు గరిగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఆయుష్ ఉద్యోగులకు సుప్రీం కోర్టు గైడెన్స్ ప్రకారం వేతనాలు చెల్లించాలి...

- **గత ప్రభుత్వ మోసం చేసింది..**
- **కాంగ్రెస్ ప్రభుత్వం గైడ్ అమలుచేసి ఆదుకోవాలి...**
- **ఏఐటీసీ అనుబంధ సంస్థ రాష్ట్ర కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా...**

**కరపత్రంశంకరపట్నం ఏప్రిల్ 5**
ఆయుష్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, గత ప్రభుత్వం అమలు చేయక మోసం చేసిందని, ఏఐటీయూసీ అనుబంధ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా అన్నారు. శనివారం రాజేష్ కన్నా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని నేషనల్ హెల్త్ మిషన్లు ఆయుష్ విభాగంలో వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగులకు గత ప్రభుత్వము మోసం చేసిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 16 నెలలు కావస్తున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ లో ఆయుష్ విభాగంలో 4 తరగతి ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా, 250 మంది. వరకు ఉన్నారని, ప్రస్తుతం ఇప్పుడు జీతం 13,800 నెలకు తీసుకుంటున్నారు. ఇందులో ఈ.పి.ఎఫ్ కటింగ్



1800 పోగా చేతికి వచ్చేది 10200 ఈ జీతంతో ఎలా బ్రతకాలినీ , గత బీ.ఆర్.ఎస్. 10 సంవత్సరాలు ప్రభుత్వం మోసం చేసిందనీ వేతనాలు పెంచుతారని చెప్పి పెంచలేదు .కావున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న ఆయుష్ ఉద్యోగులను పట్టించుకోలేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయుష్ ఉద్యోగులను పట్టించుకోని ఆయుష్ ఎస్.ఎన్.ఓ.లకు సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26000 ఇవ్వాలని, 1994 ఆక్ట్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2014 లోపు ఎవరైతే ఉన్నారో వాళ్లందర్నీ రెగ్యులరైజేషన్ చేయాలని ,ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. ఆయుష్ ఉద్యోగులను ఆయుష్ డిపార్ట్మెంట్లో పనిచేయనియకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో , సి.హెచ్.సి.లో ,ఏరియా ఆసుపత్రిలో పని పనిచేస్తున్నారని, వెంటనే డిప్యూటేషన్లు తొలగించి, వాళ్ళు ఎక్కడైతే అపాయింట్మెంట్ అయ్యారో అక్కడే వర్క్ చేసేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.గత ప్రభుత్వం విడుదల చేసిన 510 జీ వో లో ఆయుష్ సిబ్బందికి ఎస్ ఎన్ ఓ లు కు వేతనాలు పెంచలేదని, వేతన సవరణ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉద్యోగుల సమస్యలపై చర్చకు పిలిచి ,జీవో విడుదల చేయాలని, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని కోరారు.

# సమతావాది డా"బాబూ జగ్జీవన్ రామ్ గారికి భారత రత్న ఇవ్వాలి .

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
దేశ స్వాతంత్ర్యం కోసం మరియు సామాజిక సమానత్వం,కులరహిత సమాజం కోసం తన జీవితాంతం పోరాడిన యోధుడు భారత మాజీఉప ప్రధాని డా " బాబూ జగ్జీవన్ రామ్ గారి కి భారతరత్న ఇవ్వాలని గుర్తు చేస్తున్నాం.తాను జీవితంలో ఎదుర్కొన్న భయంకరమైన అంటరాని తనాన్ని భరిస్తూనే హక్కుల కోసం బిచ్చమెత్తకుండా పోరాడి మాత్రమే సాధించుకోండని చెప్పిన మహనీయుని పిలుపు ను ఆదర్శంగా తీసుకుని గౌ శ్రీ మందకృష్ణ మాదిగారి నాయకత్వంలో గత ముప్పై ఏళ్ళు చేసిన పోరాటం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తో పాటు అన్ని సామాజిక వర్గాల హక్కులు, సమస్యలు పరిష్కారం చేసుకోవడం జరిగిందని గుర్తు చేస్తున్నాం.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ను ఇంకా సిద్ధం చేస్తామని ఆయన ఆశయాలే ఎమ్మార్పీఎస్ కు ముఖ్యమని బాబు జగ్జీవన్ రామ్ గారి కి భారతరత్న ఇవ్వాలని



కోరుతున్నాం.ఈరోజు డా" జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంథని లో ఆయన విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.మీ..(మంథని సామ్యేల్ మాదిగ) (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వీ-ఫ్రా,(మహాజన



సోషలిస్టు పార్టీ.)మీఫ్రా జాతీయ నాయకులు

# శ్రీరామ నవమికి ఆలయాల ముస్తాబు

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

**- ఏర్పాటు పనులలో ఆలయాల కమిటీల సభ్యులు**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదూర్, వేములకుర్తి, కోమటికొండాపూర్,వర్షకొండ,అమ్మక్కపేట, తదితర గ్రామాల్లోని శ్రీ సీతారాముల ఆలయలు శ్రీరామనవమి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి .ఈసందర్భంగా శనివారం ఆలయల కమిటీల సభ్యులు దేవాలయాల ప్రాంగణాల్లో చలువ పందిర్లను ఏర్పాటు చేసి పూల అలంకరణ చేసి



జరగబోయే ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. అన్నదాన కార్యక్రమాలు, కళ్యాణ ఉత్సవాలు ఘణంగా జరగన్నున్నాయి.గ్రామాల్లో,ప్రజల్లో హైందవ చైతన్యం వెల్లివిరుస్తున్నది.గ్రామాల్లో యువత కుల మతాలకు,పార్టీలకు అతీతంగా వేడుకల నిర్వహణలో తలమునకలయ్యారు. జై శ్రీరామ్ నినాదాలతో ఊరు వాడలు మార్మోగుతున్నాయి.

# శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 5**

**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట, శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవ సమాహ్వానము " కార్యక్రమ వివరములు**

తేది: 04-4-2025 చైత్ర శుద్ధ సప్తమి శుక్రవారం రాత్రి 7-00 గంటలకు శ్రీ స్వామివారు (ఉత్సవమూర్తులు) బాహ్యమందిర ప్రవేశము

తేది: 05-4-2025 చైత్ర శుద్ధ అష్టమి శనివారం రాత్రి 7-00 గంటలకు విశ్వక్సేనారాధన, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట

తేది: 06-4-2025 చైత్ర శుద్ధ నవమి ఆదివారం ఉ,, 10-00 గంటలకు ధ్వజారోహణము. ఉ? 11-00 గంటలకు ఎదురుకోళ్ళు. మ,, 12-00 గంటలకు "శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము" రాత్రి 8-00 గం,, లకు " శేష వాహన సేవ "

తేది: 07-4-2025 చైత్ర శుద్ధ దశమి సోమవారం ఉ,, 11-00 గంటలకు "పట్టాభిషేక మహోత్సవము". స్వర్ణ పుష్పార్చనః మరియు సా,, 5-00 గం?లకు ప్రభుత్వోత్సవం ప్రారంభం రాత్రి 8-00 గంటలకు "హంస వాహన సేవ"

తేది: 08-4-2025 చైత్ర శుద్ధ ఏకాదశి మంగళవారం సా,, 5-00 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి గం౹౹ 8-30ని౹౹ గరుడ వాహన సేవ భక్తుల మొక్కుబడుల సేవలు ప్రారంభం.

తేది: 09-4-2025 చైత్ర శుద్ధ ద్వాదశి బుధవారం సా,, 5-00 గంటలకు ప్రభుత్వోత్సవం రా౹౹ 8-00




గంటలకు "హనుమత్ వాహన సేవ"

తేది: 10-4-2025 చైత్ర శుద్ధ త్రయోదశి గురువారం సాయంత్రం 5-00 గంటలకు ప్రభుత్వోత్సవం రా? 8-00 గంటలకు గజ వాహన సేవ, రాత్రి 9-00 గం,, లకు సదస్యము

తేది: 11-4-2025 చైత్ర శుద్ధ చతుర్దశి శుక్రవారం సా,, 5-00 గంటలకు ప్రభుత్వోత్సవము ముగింపు. రాత్రి 9-00 గంటలకు "అశ్వవాహన సేవ" మరియు దోపోత్సవము

తేది: 12-4-2025 చైత్ర శుద్ధ పౌర్ణమి శనివారం సా,, 5-00గంటలకు "బండ్లు తిరుగుట" రా? 9-00 గంటలకు సూర్య రథోత్సవం (చిన్నరథం)

తేది: 13-4-2025 చైత్ర శు౹౹ పాద్యమి ఆదివారం రాత్రి 9-00 గంటలకు శ్రీ స్వామి వారు చంద్ర రథోత్సవము (పెద్దరథం)

తేది: 14-4-2025 చైత్ర శు౹ విదియ సోమవారం మ,, 3-00 గం౹౹ల వరకు భక్తులకు చంద్ర రథము పైన శ్రీ స్వామి వార్ల దర్శనము తరువాత తిరుమాడ వీధులలో రథ ఊరేగింపు జరుగును. మరియు సా,,






6-00 గం,, లకు మహాపూర్ణాహుతి

తేది: 15-4-2025 చైత్ర శు,, తదియ మంగళవారం ఉ,, 11-00 గంటలకు నవకలశ స్నపన "చక్రతీర్థము" శంఖాధార చక్రధార సహస్రధార చేయించి ఇచ్చిన దాతల పేర్లతో తిరుమంజనం రాత్రి 9-00 గంటలకు శ్రీ పుష్పయాగము (నాఖబలి)

తేది: 16-4-2025 చైత్ర శు,, చవితి బుధవారం రాత్రి 9-00 గంటలకు సప్తవర్ణాలు, ఏకాంత సేవ బ్రహ్మోత్సవాలు సమాప్తం కావున, భగవత్ బంధువులు పై కార్యక్రమములలో పాల్గొని శ్రీ స్వామి వార్ల పరిపూర్ణ మంగళశాసనములు పొందగలరని కోరనైనది.శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవము చేయించు ఉభయదాతలు రూ,, 3016/-చెల్లించి రశీదు పొందగలరు.ఆహ్వానించువారు మరియు సిబ్బంది కె. సుధాకర్ కార్యనిర్వాహణాధికారి.

# రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురు గాని ఇద్దరికీ గాయాలు...

**కరపత్రం శంకరపట్నం ఏప్రిల్ 5**



రెండు ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా దీకొండ ఘటనలు ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన తాడికల్ గ్రామంలోని జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం. కరీంనగర్ జిల్లా ,మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, జాతీయ రహదారిపై తాడికల్ శివారులో రైస్ మిల్లు ఎదురుగా, జరిగిన రోడ్డు ప్రమాదంలో తాడికల్ గ్రామానికి చెందిన రాగుల శ్రీనివాసాచారి వ్యక్తిగత అవసరాల కోసం కరీంనగర్ కు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి స్వగ్రామం తాడికల్ గ్రామానికి వస్తుండగా శివారులోని రైస్ మిల్లు ఎదురుగా జాతీయ రహదారిపై డి బి ఎల్ సంస్థలో పనిచేసే కృష్ణ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఎదురుగా వచ్చి శ్రీనివాసచారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ఇద్దరు రోడ్డుపై పడటంతో ఇద్దరికీ గాయాలు కాగా స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న 108 వాహన సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్ ఖాజా ఖలీల్ ఉల్లా, క్షతగాత్రులకు ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్యం కోసం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# జిఎం కార్యాలయంలో డైరెక్టర్ (పా) సమీక్షా సమావేశం

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 05:**

అర్జీ.1 జియం ఆఫీస్ సమావేశం హాలులో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), (పా) కె.వెంకటేశ్వర్లు, ఆర్జీ.1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, ప్రాజెక్టు ఆఫీసర్లు, ప్రాజెక్టు మేనేజర్స్, ప్రాజెక్టు ఇంజనీర్స్, అన్ని విభాగాల ఉన్నతాధికారులతో అర్జీ .1 ఏరియాకు సంబందించిన ఉత్పత్తి, ఉత్పధకత, రవాణా, సంక్షేమం గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా మెదటిసారిగా జిఎం కార్యాలయంకు విచ్చేసిన డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), (పా)ని జిఎం గారు పుష్ప గుచ్చెం అందించి శాలువాతో వారిని సత్కరించారు. ఈ సందర్బంగా డైరెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన నిర్దేశిత లక్ష్యాల గురించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పదకత, ఓబీ



రిమూవింగ్, బొగ్గును రవాణ తదితర విషయాల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో బాగముగా వేగవంతముగా బొగ్గు రవాణా చేయాలని, బొగ్గు రవాణాలో ఆలస్యం జరగకుండా వెను వెంటనే రవాణ అయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్ని విభాగాల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బొగ్గు ఉత్పత్తి తో పాటు తప్పని సరిగా రక్షణ చర్యలు పాటిస్తూ ఉత్పత్తి చేయాలని సూచించారు. గత సంవత్సరం అర్జీ.1 ఏరియా వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాదించినందుకు అర్జీ .1 ఏరియా టీంను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కుడా నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, అధికారులు చంద్ర శేఖర్, వెంకటేశ్వర్ రావు, ఆంజనేయులు, శివ నారాయణ, ఏజెంట్లు చిలక శ్రీనివాస్, రమేష్, ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, కర్ణ, కుమారస్వామి, వరప్రసాద్, రాజేష్, లక్ష్మి రాజం, వీరా రెడ్డి, బీమా, హనుమంత రావు, ఇతర అధికారులు ఉన్నారు.

# కల్వచర్ల రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**కరపత్రం రామగిరి ప్రతినిధి ఏప్రిల్ 05**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉమ్మడి కల్వచర్లలోని కన్నూరి శ్రీనివాస్, రాపల్లి జానకిరామ్ గార్ల రేషన్ దుకాణాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఎన్నికలకు ముందిచ్చిన కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిన పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలని సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిపాక సారయ్య, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు గంట పద్మ, ఎండి మంజుర్, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్, మాజీ ఉపసర్పంచులు ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనకయ్య, నాయకులు ఒర్రె స్వరూపసదయ్య యాదవ్, రేండ్ల కృష్ణమూర్తి, ఆసం రాజు, బూడిది రాజేందర్, ఈరు రాజయ్య, వేముల సంపత్, ఆర్ల శ్రావణ్, అప్పాల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామం లో ఉచిత సన్న బియ్యం పంపిణీ

**– మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఏప్రిల్ 05.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో పథకాన్ని ప్రారంభించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం,సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే.ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం



చర్యలు తీసుకుంది అని,ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడింది అని.మీ అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తాము..అలాగే,బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి హక్కు ఉన్న సహాయం అందేలా అధికారులను కఠినంగా పర్యవేక్షించమని కోరుతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సద్దయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏల్లె రామ్మూర్తి,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోలపు సంతోష్,మాజీ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ బర్ల శ్రీను,మాజీ జడ్పీటీసీ గంటా వెంకట రమణ రెడ్డి,పుప్పాల సంపత్,గొర్రె నరేష్,బాద్రపు శ్రీను,సోము,పిల్లి కనుకయ్య, పొన్నం రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్,ఎండి.చంద్ పాషా,మాటేటి మహేష్,గ్రామ పెద్దలు,గ్రామపార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మచ్చలేని నిస్వార్థ నాయకుడు డాక్టర్ బాబూ జగ్ జీవన్ రామ్.. మేనేజర్ జి రాజిరెడ్డి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 5**



జమ్మికుంట : దేశ స్వాతంత్ర్యం కోసం, సమ సమాజ స్థాపనకై కృషి చేసిన దళిత తొలి దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో యంగెస్ట్ మినిస్టర్ గా ఉన్న ఆయన 1971 లో భారత పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా సమర్థ వంతంగా పనిచేశారని.వ్యవసాయ మంత్రిగా పనిచేసిన ఆయన హయాంలో దేశంలో హరిత విప్లవం తీసుకు రావడంలో జగ్ జీవన్ రాం కీలక పాత్ర పోషించిచారని రాజిరెడ్డి కొనియాడారు. మచ్చలేని నిస్వార్థ నాయకుడిగా సమ సమాజ నిర్మాణానికి పాటు పడిన జగ్జీవన్ రాం నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని రాజిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్, రమేష్ ,శానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, వార్డు ఆఫీసర్లు రాజు, రామరాజు, మధుకర్, తిరుపతి, మాధవ్, లతో పాటు ఉస్మాన్ పాషా, పొడేటి రాజేందర్, కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

# బాబూ జగ్జీవన్ రాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

**– రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 05:**

భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు రామగుండము పోలీస్ కమీషనరేటులో ఘనంగా జరిగాయి. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ.. స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను



వేశారని అన్నారు. జగ్జీవన్రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనం అందరం కలిసి పని చేసి సమాజం, రాష్ట్రం అబివృద్ధి ఉంటుందని మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, ముఖ్యంగా యూనిఫాం సర్వీస్ల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేకమైన గౌరవం ఇవ్వడం జరిగినది అందరిని యుద్ధంలో భారత రక్షణ కోసం భాగస్వాములను చేశారు. ముఖ్యంగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఇన్స్పెక్టర్లు సతీష్, ప్రేం, శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, ఆర్ ఎస్ ఐ విశ్వజా, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలి...

**– వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ సంఘ నాయకులు...**

**కరపత్రం శంకరపట్నం ఏప్రిల్ 5**



భారత మాజీ ఉప ప్రధాని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని, తాసిల్దార్ కు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఓ వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ రవి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం ,శంకరపట్నం మండలంలోని, కేశవపట్నం ఇందిరమ్మ కాలనీ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, డిప్యూటీ తాసిల్దార్ పార్థసారథి, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు, కార్యక్రమానికి హాజరుకాగా,సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆరేపల్లి ఓదెలు ,సాగర్, శ్రీనివాస్, శంకర్ ,రాజు, తిరుపతి, అనిల్, రాజయ్య ,తదితరులు పాల్గొన్నారు.